హైదరాబాద్ వార్త

రాజీవ్ స్టేడియం ముస్తాబైంది

నేటి నుంచి ఉప్పల్ స్టేడియంలో భారత్ - ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్
మ్యాచ్‌కు భారీ బందోబస్తు ఏర్పాట్లు

ఉప్పల్ స్టేడియానికి 60 ప్రత్యేక బస్సులు

క్రికెట్ అభిమానులకు టిఎస్ఆర్టీసి గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగే ఇండియా - ఇంగ్లాండ్ మ్యాచ్‌కు ప్రత్యేక బస్సులు నడిపించాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియానికి 60బస్సులను నడపనున్నారు. మ్యాచ్ జరిగే రోజుల్లో ఈబస్సులు వివిధ ప్రాంతాల నుంచి ఉదయం 8గంటలకు ప్రారంభ మవుతాయి. తిరిగి సాయంత్రం 7గంటలకు ఉప్పల్ స్టేడియం నుంచి బయల్దే రుతాయి. ఈప్రత్యేక బస్సులను వినియోగించుకుని క్రికెట్ అభిమానులు మ్యాచ్ వీక్షించాలని టిఎస్ ఆర్టీసి కోరింది.

ప్రాక్టీసులో ఓపెనర్ శుభమన్ గిల్

3లో

పబ్లిక్ గార్డెన్‌లో రిపబ్లిక్ డే సందర్భంగా బుధవారం రీహార్సల్స్ చేస్తున్న పోలీసులు

సబ్సిడీ సొమ్ము పడట్లేదు

గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు
బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అంతంతమాత్రమే
డిస్ట్రిబ్యూటర్ల నుంచి సరైన స్పందన కరువు
ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు

వంటగ్యాస్‌కు నగదు బదిలీ పథకం చుక్కలు చూపిస్తుంది. ఎల్పీజీ సిలిండర్ డోర్ డెలివరీ జరిగి పక్షం రోజులు గడిచినా నగదు బదిలీకింద సబ్సిడీ సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వంట గ్యాస్‌కు నగదు బదిలీ పథకం పేదల పాలిట శాపంగా తయారైంది. డీబీటి పథకం కింద అమలు ప్రారంభంలో కొన్ని అవాంతరాలు ఎదురైనా ఆతర్వాత సక్రమంగానే బ్యాంక్ ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ అవుతూ వచ్చింది. తాజాగా కొన్ని మాసాలుగా తిరిగి పాత పరిస్థితి పునరావృతం అవుతోంది. సబ్సిడీ సొమ్ము 25రోజులు దాటినా జమకాని పరిస్థితి నెలకొంది. కొందరికి అసలు సబ్సిడీ జమనే నిలిచిపోయింది. సంబంధిత లబ్దిదారులు డిస్ట్రిబ్యూటర్లను సంప్రదిస్తే స్పందన లభించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: వినియోగదారులకు వంటగ్యాస్ సిలిండర్ సబ్సిడీ పై డోర్ డెలివరీ జరుగుతున్న సమయంలో పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఆతర్వాత సబ్సిడీ సిలిండర్ ధర మినహాయించి మిగిలిన సొమ్ము నగదు బదిలీకింద వినియోగదారుడికి బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. ఇదీ కేవలం ఏడాదికి 12సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తోంది. ఆతర్వాత సిలిండర్లపై సబ్సిడీ వర్తించదు. బ్యాంక్‌లో సైతం నగదు జమకాదు. ఇదిలా ఉండగా సబ్సిడీ సిలిండర్‌కు పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేయడం పేదలకు ఆర్థిక భారంగా తయారైంది. ఆతర్వాత సబ్సిడీ ధరపోనూ మిగిలిన నగదు తిరిగి బ్యాంక్ ఖాతాలో జమ అయినా ముందు చెల్లింపు కష్టతరంగా తయారైంది. తాజాగా ఆడబ్బు కూడా జమకాకపోవడంతో వినియోగదారులకు మరింత ఆర్థిక ఇక్కట్లు తప్ పడం లేదు. దీంతో లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 30లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం 125ఏజెన్సీలద్వారా ప్రతి రోజూ డిమాండ్‌ను బట్టి అయిల్ కంపెనీల నుంచి డిస్ట్రిబ్యూటర్లకు సరఫరా అవుతుంది. అక్కడి నుంచి బుకింగ్ ద్వారా వినియోగదారులకు డోర్ డెలివరీ జరుగుతుంది.

ఇబ్బందులు ఎందుకంటే..

సబ్సిడీ మొత్తాన్ని లబ్దిదారులకు జమ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున నేషనల్ పేమెంట్ అథారిటీ ఉంది. కొద్దికాలం క్రితం అన్ని బ్యాంక్ ఖాతాలకు నంబర్ తప్పనిసరి చేయడంతో వినియోగదారులంతా ఆధార్ అనుసంధానం చేసుకు న్నారు. ఆఖాతాల వివరాలన్నీ నేషనల్ పేమెంట్ అథారిటీకి చేరాయి. గ్యాస్ రాయితీ సొమ్ము జమ విధానం ఆధార్ నంబర్ ఆధారంగా ఆటోమెటిక్‌గా జరగుతూ ఉంటుంది. ఒకవేళ వినియోగదారుకు ఒకటికి మించి ఖాతాలుంటే ఏదోఒక ఖాతాలో ఈమొత్తాన్ని జమచేసేస్తుంది. అయితే ఇలా సబ్సిడీ అవుతున్న వాటిలో చాలాఖాతాలు వినియోగం లో లేకపోవడంతో సమస్య తలెత్తుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు జీరో అకౌంట్లు తీసుకున్నారు. అవి కేంద్రం వివిధ పథకాల కింద సబ్సిడీ మొత్తం జమ చేయడానికే ఉపయోపడుతున్నాయి. అలాగే కొంత మంది రైతురుణాలు తదితరాల కోసం రెండు మూడు అకౌంట్లు తీసుకుంటున్నారు. ఇలాంటి ఖాతాలు వినియోగంలో ఉండటం లేదు. గ్యాస్ సబ్సిడీ ఇలాంటి వినియోగం లేని ఖాతాల్లో పడుతుండటంతో సొమ్ము తీసుకోవడానికి వీలు పడటం లేదు. అందులో సొమ్ము పడిందన్న సమాచారం కూడా గ్యాస్‌డీలర్ల దగ్గరకు నాలుగైదు సార్లు వెళ్లిన తర్వాతనే తెలుస్తుంది. దీంతో వినియోగదారులకు సబ్సిడీ సొమ్ముపై గందరగోళం నెలకొంది.

డిగ్రీ విద్యార్థిని బలవన్మరణం

పూజిత (పాతచిత్రం)

పేట్ బషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : డిగ్రీలో ఒక సబ్జెక్ట్ బ్యాక్‌లాగ్ ఉండటంతో మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో తల్లి ఉమాదేవితో పూజిత (22) ఇంట్లో ఉన్నారు. ఒక సబ్జెక్ట్ బ్యాక్‌లాగ్ ఉండటంతో మనస్థాపం చెంది ఇంట్లోని బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఉండగా, ఉమాదేవి చూసి, హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే చినిపోయినట్లు డాక్టర్ చెప్పడంతో అనుమాస్పద మరణం క్రింద కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గూడ్స్ క్యారియర్ వాహనం ఢీకొని యువకుడి మృతి

మృతిచెందిన శ్రీకాంత్

దుండిగల్, జనవరి 24 ప్రభాతవార్త: గూడ్స్‌క్యారియర్ వాహనం ఢీకొనడంతో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, అన్నారం పరిధి కెసిఆర్ కాలనీకి చెందిన శ్రీకాంత్(35) సెంట్రింగ్ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. బుధవారం కాజీపల్లి ఎక్స్‌రోడ్డు సమీపం లోని ఖాళీ ప్రదేశం వద్ద ఉన్న శ్రీకాంత్‌ను గూడ్స్‌క్యారియర్ వాహనం(ఎంహెచ్46బిబి4771) టక్కరు ఇచ్చి అతని మీద నుండి దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన కంటైనర్
తీవ్రగాయాలతో మృతి

మృతురాలు అండాలు (ఫైల్)

దుండిగల్, జనవరి 24 ప్రభాతవార్త: రోడ్డు దాటుతున్న ఓ మహిళను నిర్లక్ష్యంగా దూసుకువచ్చిన కంటైనర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలై మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని సత్యసాయినగర్ కాలనీలో మాలతి రామక్రిష్ణ, అండాలు(56) దంపతులు నివాసం ఉంటున్నారు. రామక్రిష్ణ ఓ కంపెనీలో పనిచేస్తుండగా అండాలు గృహిణి. ఈక్రమంలో బుధవారం మధ్యాహ్నం 2గంల సమయంలో గండిమైసమ్మలోని బవార్చి రెస్టారెంట్ వద్ద నుండి అవతలి వైపుకు అండాలు రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకువచ్చిన కంటైనర్ (ఎన్ఎల్01ఎజి9221) ఆమెను బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రురాలని చికిత్స కోసం సూరారంలోని వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ 3:30లకు మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. ప్రమాదం చోటు చేసుకోగానే కంటైనర్‌ను అక్కడే వదలి డ్రైవర్ పారిపోయినట్లు అధికారులు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో "హిట్ అండ్ రన్
కారు ఢీకొట్టి బౌన్సర్ మృతి

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: నగరంలోని జూబ్లీహిల్స్‌లో బుధవారం హిట్‌అండ్‌రన్ కేసు నమోదైంది. ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఓబౌన్సర్ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ గాంధీ నగర్‌కు చెందిన తారక్‌రామ్ (30) మాదాపూర్‌లోని నోవాటెల్ హోటల్‌లో బౌన్సర్‌గా పని చేస్తున్నాడు. విధులు ముగించుకుని బుధవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో మరో బౌన్సర్ రాజుతో కలిసి జూబ్లీహిల్స్ మీదుగా సికింద్రాబాద్ వెళ్తున్నాడు. ఈక్రమంలో పెద్దమ్మగుడి కమాన్ సమీపంలో మలుపు వద్ద వేగంగా వెనక నుంచి వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈఘటనలో తలకు తీవ్రగాయాలు కావడంతో తారక్ రామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనకకూర్చున్న రాజుకు తీవ్రగాయాలయ్యాయి. కారు నడుపుతున్న వ్యక్తి ప్రమాదాన్ని పట్టిం చుకోకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన రాజు స్థానికులు ఆస్పత్రికి తర లించారు. సమాచారంలో అందుకున్న జూబ్లీ హిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సాయంత్రం తారక్ రామ్ మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.

అప్పులతో రోడ్డునపడ్డాం.. బకాయిలు చెల్లించండి

ప్రభుత్వానికి జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ల విజ్ఞప్తి

కాయిలు చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఎ.రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సురేందర్ సింగ్ మాట్లాడుతూ చేసిన పనులకు డబ్బులు రాక చిన్నచిన్న కాంట్రాక్టర్లు రోడ్డునపడుతూ ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ ఎంసి పరిధిలో 3వేలమంది కాంట్రాక్టర్లు ఉన్నారని దాదాపు వారికి 1200కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. అలాగే మరో వెయ్యికోట్ల పనులు నడుస్తున్నాయ న్నారు. చివరిసారిగా 2023 ఫిబ్రవరి వరకు బిల్లుల వచ్చాయని ఆతర్వాత నుంచి ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బిల్లులు రాలేదన్నారు. దీంతో అప్పులు తెచ్చి కాంట్రాక్టులు చేస్తున్న వందలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిం దన్నారు. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తూ చిన్నకాంట్రాక్టర్లను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. తమకు రావాల్సిన బకాయిల చెల్లించాలని పలు మార్లు కమిషనర్‌కు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని దీంతో ఆవేదన గురై ముగ్గురు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకోగా.. ఆర్థికభారం తట్టుకోలేక ఐదుగురు గుండెపోటుతో తనువు చాలించారన్నారు. కావున తమ ఆవేదనను దృష్టిలో ఉంచుకుని బకాయిలను చెల్లించి ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఎండీ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు జి.రమేష్, ఎండీ అరరీఫ్ అహ్మద్, కళ్యాణ్ చక్రవర్తి, అలీ అబ్బాస్, వసంత్ కుమార్, వేణుగోపాల్, సింహాద్రి, రవి, లక్ష్మణ్, గిరి బాబు పాల్గొన్నారు.

భవనంపై నుంచి దూకి
8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

గచ్చిబౌలి, జనవరి 24 ప్రభాతవార్త : పరీక్షల్లో మార్కులు తక్కువగా వచ్చాయని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన ఓ 8వ తరగతి విద్యార్థిణి తాను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘ టనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం..

ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి సురేంద్రరెడ్డి తన కుటుంబంతో కలిసి నగరానికి వచ్చి మణికొండ పంచవటి కాలనీలోని హ్యాంగింగ్ గార్డెన్స్ ఎస్ఎంఎస్ ఇన్ఫ్రా ప్లాట్ నెంబరు 301లో నివాసం ఉంటున్నాడు. సరేంద్రరెడ్డి కుమార్తె వాసిరెడ్డి మనస్విని(13) నెక్కంపూర్‌లో గల బ్లూమ్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువు తుంది. కాగా కొన్ని రోజుల క్రితం స్కూల్ లో నిర్వహించిన పరీక్షల్లో మనస్వినికి తక్కువ మార్కులు రావడంతో తల్లి శ్రీలక్ష్మి మందలించింది. తల్లి మందలించడంతో మనస్విని తీవ్ర మనస్థాపానికి గురైంది. రాత్రి 10 గంటలకు ఇంట్లో వాళ్లందరు నిద్రపోయారు. అర్ధరాత్రి 1గంట సమయం లో మనస్విని ఇంట్లో నుంచి బయటకు వచ్చి తాము నివాసం ఉంటున్న అపార్టు మెంటు 3వ అంతస్థు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. అలికిడితో నిద్రలో నుంచి మేలుకున్న తల్లిదండ్రులు తీవ్ర గాయాలతో భవనం కింద పడిఉన్న మనస్వి నిని ఆసుపత్రికి తరలించగా అప్ టికే మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరిం చారు. ఈమేరకు సమాచారం అందుకున్న రాయ దుర్గం పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పాతబస్తీలో తప్పిన పోయిన నారాయణఖేడ్ బాలుడు

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో నారాయణఖేడ్ జిల్లా నర్వ గ్రామానికి చెందిన శివ అనే ఆరు సంవత్సరాల వయస్సు గల బాలుడు అదృశ్యమైన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం... నారాయణఖేడ్ జిల్లా నర్వ గ్రామానికి చెందిన గీత అనే మహిళ తన కుమారుడైన శివ (6)ను వెంట తీసుకుని 15 రోజుల క్రితం పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాల సమీపంలో ఉన్న పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చింది. కాన్పుకు ఇంకా సమయం ఉండటంతో గీత తన కొడుకు శివతో కలిసి పెట్లాబూర్జు ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో ఉంటున్నది. కాగా మంగళవారం సాయంత్రం నుంచి గీత కుమారుడైన శివకనిపించటం లేదు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో వెతికినా ఫలితం లేక పోయింది. దీంతో తన కుమారుడు శివ కనిపించటం లేదంటూ తల్లి గీత బుధవారం తెల్లవారు జామున హుస్సేనీఆలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

75వ గణతంత్ర దినోత్సవాలకు సిద్ధమైన పాతబస్తీ

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో 26వ తేదీన 75వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర వ్హహించనున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా సంస్థలు విద్యార్థులకు వ్యాసరచనతో పాటు పలు పోటీలు నిర్వహించాయి. 26వ తేదీన విజేతలకు బహుమతులు, సర్టిపికెట్లను విద్యా సంస్థలు అందజేయనున్నాయి. కాగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుని మదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ, దేశ భక్తులు సర్దార్ వల్లభాయి పటేల్, అబ్దుల్ కలాం అజాద్, సరోజినీ నాయుడు, మహ్మద్ అలీ జౌహార్‌ల బొమ్మల చిత్రాలను ఏర్పాటు చేశారు. పాతబస్తీలోని చార్మినార్, బహదూర్‌పుర నియోజకవర్గాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థలలో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించటానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

మదీనగూడ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో
ఘనంగా కల్యాణోత్సవం

కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు, (ఇన్‌సెట్‌లో) రామక్రిష్ణనగర్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మధీనగూడ రామక్రిష్ణనగర్‌లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పునర్వస నక్షత్రం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మద్య సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా 22వ తేదీ నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవాలయంలో నిర్వహిస్తున్నారు. 22వ తేదీన సీతా రామచంద్రస్వామికి పుష్పార్చన నిర్వహించగా, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను కొనసాగిస్తూ, బుధవారం పునర్వస నక్షత్రం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పునర్వస నక్షత్రం సందర్భంగా ఎప్పటి మాదిరిగానే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సైతం 22వ తేదీన పుష్పార్చన నిర్వహించడంతో పాటు భక్తులకు ఆయోధ్య రామాలయం ప్రారంభోత్సవాన్ని తిలకించేందుకు లైవ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడుగా జి.ప్రభాకర్‌యాదవ్

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడుగా జి.ప్రభాకర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నగరంలోని తెలంగాణ ఉద్యోగ భవన్ వేదికగా బుధవారం మున్సిపల్ ఉద్యోగులు తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామక ప్రతాలను అందజేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన వారిలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడుగా జి.ప్రభాకర్ యాదవ్, సహ అధ్యక్షుడుగా సిహెచ్.శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్య క్షులుగా బట్టి రమేష్, డి.కృష్ణ, కె.చంద్రశేఖర్, విజయలక్ష్మి, కార్యదర్శిగా ఆర్.వెంకట గోపాల్, సంయుక్త కార్యదర్శులుగా కె.బాలరాజ్, జి.ఎల్లా రెడ్డి, ఎం.మల్లికార్జు న్‌రెడ్డి, ఎ.నాగరాజ్, కోశాధికారిగా జి.శ్రీధర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్.నిర్మల, ప్రచార కార్యదర్శిగా మహమ్మద్ అజాం, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, గోపాల్, సలీముద్దీన్‌లు ఉన్నారు.

బాలికలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టే దిశగా సమాజం ముందుకు రావాలి

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: బాలికలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టే దిశగా సమాజంలోని అన్నివర్గాల వారు ముందుకు రావాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన పిలుపునిచ్చారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వ ర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2,3 ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలిక దినోత్సవ కార్యక్రమం జరిగింది.

అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట బి సెక్షన్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, జనవరి 24 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అడ్డగుట్ట బిసెక్షన్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో అడ్డగుట్ట అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, మహ్మద్, వడ్డెర ఎల్లయ్య, వసంత, ఇస్మయిల్, రవి, నరేశ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలకు న్యాక్ ఏ+గ్రేడ్

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన కస్తూర్బాగాంధీ మహిళా డిగ్రీ, పిజి కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్ రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజశ్రీ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ పర్ టీమ్ సభ్యులు జరిపే సర్వేలో తమ కళాశాలకు 2005,2012, 2017 సంవత్సరాల్లో ఏ గ్రేడ్ గుర్తింపు లభించగా, 2024లో జనవరి 10,11తేదీల్లో నిర్వహించిన సర్వేలో తమ కళాశాలకు ఏ + గ్రేడ్ గుర్తింపు దక్కడం అభినందనీయమన్నారు.

అమ్మాయిలను సమానత్వంతో చూడాలి

ర్యాలీలో ప్లకార్డులతో పాల్గొన్న విద్యార్థులు

నాచారం, జనవరి 24 ప్రభాతవార్త: పురుష... స్త్రీ లింగ బేధం లేకుండా అమ్మాయిలను సమానత్వంతో చూడాలని సుప్రభాత్ మోడల్ హైస్కూల్ చైర్మన్ నల్లనర్సింహ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. నాచారం సుప్రభాత్ మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలికల పట్ల గౌరవం, సమానత్వాన్ని పెంపొందించేందుకు ప్లకార్డులతో నాచారం చౌరస్తా నుంచి హబ్సిగూడ చౌరస్తా వరకు తిరిగి హబ్సిగూడ నుంచి నాచారం స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ భాను విశాల్, అడ్మిన్ ఆఫీసర్ సిహెచ్, ఆశలత మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ,హక్కులు ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పై పిల్లలకు, పేరెంట్స్‌కు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సంపత్ రెడ్డి,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం

అఫ్జల్‌గంజ్, జనవరి 24 ప్రభాతవార్త: శాసనమండలి సభ్యులుగా నియమితులైన టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు ఎమ్మెల్సీగా ఎన్నికైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి అదిల్‌షరీఫ్,ఆర్.డి. చంద్రశేఖర్, వెంకటేశ్వరరెడ్డి,నాగన్నగౌడ్‌లు సన్మానించారు.పార్టీ కోసం కష్టపడి పని చేసేవారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రావు

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జె.ఉపేందర్ రావును 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శాలువాతో తస్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ అధ్యక్షులు బద్రి, బసి ప్రెసిడెంట్ చందు, ఢిల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

కొంపల్లి, జనవరి 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సినిప్లెనెట్ రోడ్డు శ్వేతశుభం అపార్ట్‌మెంట్ ముందు గత నెలరోజులుగా డ్రైనేజీపై కప్పు పూర్తిగా పాడై అటుగా వచ్చే వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే రోడ్డులో స్కూల్స్, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు కూడా ఉన్నాయి. దీంతో అటుగా వెళ్ళే వాహనాలు కూడా రోజు వందల సంఖ్యలో వెళ్తుంటారు. రాత్రి వేళల్లో చాలామంది ద్విచక్ర వాహనదారులు డ్రైనేజీ దగ్గర పడి గాయాలు కూడా అయ్యాయి. ఎదురుగా ఉన్న శ్వేతశుభం అపార్ట్‌మెంట్‌కు చెందిన సెక్యూరిటీ గార్డులు డ్రైనేజీ సమస్యను ఉన్నట్లు ప్రమాదాలను అరికట్టేందుకు చెట్టుకొమ్మను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ మరమ్మత్తు పని పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

డివిజన్లలో సమస్యలపై ఆరా

స్థానిక సమస్యలపై పర్యటిస్తున్న కొలను హనుమంత్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 13,14 డివిజన్‌లలో సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలను హనుమంత్‌రెడ్డి, నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని కొలను హనుమంత్‌రెడ్డి ప్రజలకు హామి ఇచ్చారు.

శ్రీరామకుంట పార్కులో యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థవారి ఆధ్వర్యంలో హరితహారం

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : శ్రీరాములుకుంట పార్కులో బుధవారం యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థవారు, నిర్మణ్ ఎన్‌జిఓ ఆధ్వర్యంలో శ్రీరామకుంట పార్కును శుభ్రం చేసి, మొక్కలు నాటడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ వారి సిబ్బందితో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్‌లో ఉన్న చెరువులను దత్తత తీసుకోవల్సిందిగా యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థవారిని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, బండారి లైఅవుట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీరాములు కుంటకు సోలార్‌లైట్లు, ఇరిగేషన్, ఫ్లూటింగ్ ఫౌంటెన్లు వేయవలసిందిగా కోరారు. యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థ టీమ్ లీడర్ విజయకుమార్, ఎన్జీవో టీమ్ లీడర్ రఘువీర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు.

మీ అందరి దీవెనలతో విజయం సాధించా : ఎమ్మెల్యే వివేకానంద

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న స్థానిక ప్రజలు

జీడిమెట్ల, జనవరి 24, ప్రభాతవార్త : మీ అందరి దీవెనలు, ఆశీస్సులతోనే ఇంతటి అఖండ విజయం సాధించానని, గెలుపు లో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఎమ్మెల్యే కెపి వివేకానంద చేపట్టిన కృతజ్ఞయాత్ర బుధవారం 12వ రోజుకు చేరుకుంది. 125 గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్, రావి నారాయణరెడ్డి నగర్ 1,2,3,4, ఈస్ట్, వెస్ట్ కాలనీలు, దేవేందర్ నగర్, కట్ట మైసమ్మ బస్తీ, పోచమ్మ బస్తీ, బండ నవాజ్ బస్తీ, గాలిపోచమ్మ బస్తీ, నరసింహా బస్తీ, బతుకమ్మ బండ, కైసర్ నగర్ బస్తీలలో కృతజ్ఞత యాత్ర జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్‌రెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్‌బేగ్, రావుల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే

చాంద్రాయణగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో బుధవారం డ్రైవర్స్‌డే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఫలక్‌నుమా ఏసిపి సుధాకర్ మాట్లాడుతూ రోజు దైనందిన కార్యక్రమంలో డ్రైవర్ల పాత్ర ముఖ్యమైనదని,ప్రమాదాలు జరగకుండ తగు జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు.విధి నిర్వాహణలో ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు నగదు, అవార్డులు,ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్,ఆసిస్టెంట్ మేనేజర్ రాజయ్య,అసిస్టెంట్ ఇంజనీరు దయాకర్‌తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి సమస్యలను నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు వెంటనే స్కాలర్‌షిప్స్ లన్నింటిని వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యా సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎ.వరదారెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరీ సతీష్, గౌరు తిరుపతిరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మాణాలను చేశారు. రాష్ట్రంలో రెండు దశాబద్దాలుగా బహుళ అవసరాలు(మిక్స్‌డ్ అక్యుపెన్సీ) భవనాలలో కొనసాగుతున్న కళాశాలల ఫైర్ ఎన్‌ఓసీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇంటర్మీడియేట్ ట్యూషన్ ఫీజు ప్రస్తుతం ధరలసూచిని బట్టి నిర్ణయించేందుకు కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. కార్పొరేట్ కళాశాలల విధానాలను నియంత్రించడంతో పాటు కట్టడి చేయాలని, ప్రజాప్రభుత్వం వచ్చినందున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది.

తల్లిదండ్రులు యువతకు స్ఫూర్తిదాయకం ఫణిభార్గవ్ జయంతి

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : క్లబ్‌లు పబ్‌లు హోటళ్లల్లో విచ్చలవిడి పోకడలు ఖర్చులతో అట్టహాసంగా జరపడం తల్లిదండ్రులకు, జరుపుకోవడం యువతకు పరి పాటి అయిపోయిన నేటి సమాజంలో సదుద్దేశం, సత్‌సంకల్పంతో ఒక ఫణిభార్గవ్ తండ్రి టీన్‌యేజ్‌లో తన కొడుకు పుట్టిన రోజుకు ప్రతీసంవత్సరమిచ్చే అయిదువేల పైచిలుకు డబ్బులను భౌతికంగా దూరమై తొమ్మిదేళ్లయినా అతని యాదిలో జయంతి రోజున నిస్సహాయులకు ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఆర్థిక సహాయమందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలువడం విశేషమని నిర్వాహక సంస్థలు కళానిలయం, శ్రీత్యాగరాయ గానసభ మీడియాకు తెలిపారు. చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో 27శనివారం రాత్రి 6గంటల నుండి జవహర్‌బాల భవన్ పూర్వ డైరెక్టర్ డా. ఎం.కె.రాము సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంపాదకుడు కొండుభట్ల రామచంద్రమూర్తి విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, కళా వి.ఎస్.జనార్ధన్‌మూర్తి, బైస దేవదాసు, డా. రెం టాల జయదేవ తదితరులతో కలిసి ముగ్గురికి నగదు పురస్కారం, ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సహాయం, ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ వి.లత ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు వారు వివరించారు. సభకు ముందు సాంస్కృతిక ప్రదర్శనలుంటాయని, అధికసంఖ్యలో ప్రేక్షకులు, యువత విచ్చేసి స్ఫూర్తినొంది ఫణిభార్గవ్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్న కార్పొరేటర్

మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కార్పొరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్‌లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డు డీజిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, జిహెచ్‌ఎంసి ఏఈ ఆశలతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మంజూరైన సివరేజ్ లైన్స్, సీసీ అండ్ బీటి రోడ్స్ పనులను కాంట్రాక్టర్స్ తోటి మాట్లాడి తొందరగా చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రామచంద్రరావు, హిమగిరిరావు, రవికుమార్, వెంకటేశ్వరారవు, గురువారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను కలిసిన కరాటే కోచ్ బృందం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి చెందిన నమ్రత, సంజయ్‌లు ఆల్ ఇండియా యూనివర్సిటీ కరాటే గేమ్స్‌కు ఎంపికయ్యారు. వచ్చే నెలలో పంజాబ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్‌గౌడ్‌ను తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వారి ద్వారా అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, తమాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జనరల్ సెక్రటరీ డా.విజయ భవాని, సెయిరూపేష్, కరాటే మాస్టర్ రామస్వామి, హరి, నజీర్, జిషాన్ తదితరులు పాల్గొన్నారు.

రాడిసన్ హోటల్‌లో పేకాడుతున్న 13మంది అరెస్ట్

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: పేకాట శిబిరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 4లోని రాడిసన్ స్టార్ హోటల్‌లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని ఆఫ్‌లైన్‌లో ఆడుతున్న13మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట రాయుళ్ల వద్ద నుంచి రూ.32 లక్షల విలువైన కూపన్లు నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కొందరు మహిళలు ఉన్నట్లు సమాచారం. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భారతరత్న కేవలం ఉత్తరాదివారికే ప్రకటించటం అన్యాయం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ముషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: దక్షిణాది వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం ఉత్తరాదివారికే భారతరత్న అవార్డు ప్రకటించటం అన్యాయమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌గారి సేవలను గుర్తించి, ఆయన శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించటం హర్షణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేదలకు ఎన్నో సేవలు అందించిన ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని గత శతాబ్ది కాలంగా డిమాండ్ చేస్తూ ఉంటే పట్టించుకోకుండా నామమాత్రంగా ఆయన శతజయంతికి స్టాంపు విడుదల చేసి, చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, లీగల్‌సెల్ అధ్యక్షులు కే.పరశురాం, యాదగిరిరావు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమస్యలపై స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బేగంపేట డివిజన్ మాతాజీ నగర్‌లో గత వారం రోజులుగా డ్రైనేజీ వాటర్ పొంగి పొర్లడంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య ను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాతాజీ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతాజీ నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యలు పరిశీలించి మాతాజీ నగర్‌కు సనత్‌నగర్‌పై భాగంలో ఉండడం వల్ల పై నుండి వస్తున్న నీరు, డ్రైనేజీ నీళ్ళు క్రింది భాగంలో నిలిచిపోతుందని, అదేవిధంగా డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సగభాగం వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులు, సురేష్‌యాదవ్, రాజయ్యలు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడున్న వ్యక్తి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసుల అరెస్ట్ చేశారు. పేట్ బషీరాబాద్ ఇంచార్జీ ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలపిని వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్2 ప్రాంతానికి చెందిన శ్రీను ఇంట్లోని బీరువాలో ఉన్న నగదును గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీ చేశారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఓమర్ (56)గా గుర్తించారు. పోలీసుల తమదైన శైలిలో నిందితుడిని విచారించగా భాదితుడి ఇంట్లో చోరికి పాల్పడింది వాస్తవమేనని తేలింది. దొంగలించిన సొమ్ములో రూ.6,97,500 రికవరి చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా నిందితుడిపై గతంలో 13 కేసుల్లో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు కాగా, బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ సమావేశంలో ఏసీపీ వెంకట్‌రెడ్డితో పాటు పేట్ బషీరాబాద్ సిఐ ప్రశాంత్, డిఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధురానగర్ మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధురానగర్‌లోని మహిళా శిశుసంక్షేమ శాఖ కమిషనరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. శిశువిహార్, సర్వీస్ హోం, చిల్డ్రన్స్ హోంకు సంబంధించిన బాలికలు కీబోర్డ్ వంటి వాయిద్యాలు వాయించటం పాటలు పాడటం నృత్యం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శిశువిహార్‌లో చిన్నపిల్లలు పియానో సంగీతంతో అందరిని మంత్ర ముగ్ధుల్ని చేశారు. ఈ వేడుకలకు రీజనల్ జాయింట్ డైరెక్టర్ మోతీ, ఎంఎస్ఏ సెక్రటరీ చంద్రశేఖర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శైలజ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ ఎస్సీ అక్కేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వలణ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. 202223 విద్యాసంవత్సరంలో వివిధ విభాగాలలో టాపర్లుగా నిలిచినవారికి నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ కాపిటీషన్స్ నిర్వహించి ప్రతిభకనపరిచిన వారికి సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సాధికారత కేంద్రం, సీడీపీవోలు, సూపర్ వైజర్లు, హోం ఇంచార్జ్‌లు, విద్యార్థులు, ఐసీపీఎస్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక, లలిత, జానపద, సినీ సంగీతానికి ఎంతో ప్రాధాన్యత

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: కళా ప్రపంచంలో కర్ణాటక, లలిత, జానపద, సినీ సంగీతానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రసారప్రవీణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. బుధవారం రాత్రి రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో 'అంతారామయయం' పేరుతో రాగరాగిణి భక్తబృందంచే భక్తిగీతాలాపన కార్యక్రమం, సీనియర్ కీబోర్డు వాద్య కళాకారులు బిఎస్.సత్యదేవ్‌కు ఆత్మీయంగా సత్కరించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ ఓలేటి పార్వతీశం సత్యదేవ్‌ను సత్కరించి అభినందించి ప్రసంగించారు. ఈ రంగంలో సత్యదేవ్ ఎంతో గొప్ప ప్రతిభను కనబరిచారన్నారు. ఒక సీనియర్ ఆర్టిస్ట్‌గా కీబోర్డు వాద్య, హార్మోనియం వంటి వాద్యాలలో పట్టు సాధించి సినీ,లలిత, భక్తి గీతాలకు న్యాయం జరిగే విధంగా సత్యదేవ్ కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అంతర్యాతీయ గానకళారత్న చింతలపూడి త్రినాథ రావు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి

జాతీయ బిసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వీ.హనుమంతరావు, కోలా జనార్ధన్ తదితరులు

ముషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఫిబ్రవరి 5, 6 తేదీలలో ఛలో ఢిల్లీ పేరుతో పార్లమెంట్ వద్ద చేపడుతున్న భారీ ప్రదర్శనలో బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీలకు అన్ని ర

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం

సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మసుందరికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నేతలు

అడ్డగుట్ట, జనవరి 24 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి మహేంద్రహిల్స్‌లోని సర్వే నెం 74లో ఉన్న ప్రభుత్వ ఖాళీ భూములను పరిరక్షించాలని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ గురువారం మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మసుందరికి వినతిపత్రం అందజేశారు. కొందరు భూ ఆక్రమణ దారులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కోర్టు నుంచి అనుమతి పత్రాలు తెచ్చుకొని భవన నిర్మాణం పనులు చేపడుతున్నారని, వాటిని కట్టుదిట్టం చేసేందుకు వెంటను కోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలన్నారు. అదే విధంగా మారేడ్‌పల్లి మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాకాల యాదగిరి, గౌరి నాగరాజు, రామస్వామిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

ఆవిష్కరిస్తున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తప్పకుండా అమలు చేయడం ఖాయమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ యూనియన్ క్రిస్టియన్ పాస్టర్స్ అసొసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్‌చ ట్విన్‌సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్, యునైటెడ్ పాస్టర్స్ అసొసియేషన్, ట్విన్‌సిటీస్ క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్, తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు చెందిన పాస్టర్స్ ఫెలోషిప్, వైఎంసీఏ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ క్రైస్తవ అభినందన సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. 30న నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చ్‌లో ఈ అభినందన సభ జరుగుతుందని వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బెన్ననోయి రిచర్డ్, ప్రమోద్, మైకేల్, ప్రేమ్‌సాగర్, అనీల్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా ఎన్.వరలక్ష్మి

ముషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా ఎన్. వరలక్ష్మిని కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ వారు నియమించినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన చేస్తూ గత 20 సంవత్సరాలుగా తాను వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం తనను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు మెంబర్‌గా నియమించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణలోని ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించటానికి, ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీకి సంబంధించిన వివిధ అంశాలపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సలహాలు ఇచ్చే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నైపుణ్యాన్ని అందించటానికి, ఆహార భద్రతను మెరుగు పరచటానికి మరియు తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేత చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రజల అభిష్టం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి

ఎమ్మెల్యే తలసాని

మెమోరియల్ హైస్కూలును సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

బేగంపేట జనవరి 24,ప్రభాతవార్త : ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలని, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాంగోపాల్‌పేట డివిజన్ ఓల్డ్‌గాస్ మండీ ఆదెయ్య మెమోరియల్ హైస్కూలును ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కల్సి సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. విద్యార్థులకు అనువుగా ఉన్న క్రీడా మైదానంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఇటీవల మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. దీంతో స్పందించిన ఆయన బుధవారం పాఠశాలను అధికారులతో కల్సి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ సుదర్శన్, స్ట్రీట్‌లైట్స్ ఏఈ భరత్, వాటర్‌వర్క్స్ మేనేజర్ సంధ్య, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణా గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్, వీహెచ్‌పీల ఆందోళన

పర్వత్‌నగర్ చౌరస్తాలో గుర్తుతెలియని దుండగులు కాషాయి జండాను తగులబెట్టడంతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీఐ ఆంజనేయులు

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన కాషాయి జండాలనను గుర్తుతెలియని వ్యక్తులు తగుల బెట్టారు. అల్లాపూర్ డివిజన్ పరిధి లోని పర్వత్‌నగర్ చౌరస్తాలో మంగళవారం అర్ధ రాత్రి గుర్తుతెలియని దుండగులు కాషాయ జెండాలను తగులబెట్టడంతో బుధవారం తెల్లవారుజామున నుంచే పర్వత్‌నగర్ బస్తీవాసులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రామభక్తులు, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, వీహెచ్‌పీలకు చెందిన పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో ఆప్రాంతంలో ఉద్రిక్తల పరిస్థితి నెలకొంది. వెంటనే విష యం తెలుసుకున్న అల్లాపూర్ సీఐ ఆంజేనేయులు అక్కడికి చేరుకుని సంఘటనా స్థలా న్ని పరిశీలించి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వారెవరు వినకపోవడంతో ఉన్న తాధికారులతో మాట్లాడి పెద్దఎత్తున పోలీసులను మోహరించారు. మేడ్చల్ జిల్లా బీజేపీ సెక్రటరీ పులిగోళ్ల శ్రినివాస్ యాదవ్, పర్వత్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సి.బ్రహ్మ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ బీజేపీ అధ్య క్షులు పన్నాల హరీష్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి పర్వత్‌నగర్ అధ్యక్షులు జాహేద్ షరీఫ్, శంకర్‌గంగపుత్ర, విజయ్, సుంకన్న, మహేందర్‌రెడ్డి, రాము, వమ్మిశెట్టి శ్రీనివాస్ పటేల్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లఘుచిత్రాల ప్రాధాన్యత ఎంతో పెరిగింది

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: లఘుచిత్రాల ప్రాధాన్యత ఎంతో పెరిగిందని ప్రముఖ చలనచిత్ర దర్శకులు రేలంగి నర్సింహారావు అన్నారు. బుధవారం చిక్కడపల్లి ఫాస్ కేంద్ర కార్యాలయంలో నిర్వాహక సంస్థ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధరారావు ఆధ్వర్యంలో దశాబ్ద లఘుచిత్రాల పోటీలలో తృతీయ స్థానంలో నిలిచిన 'దేవుడు' చిత్రం యూనిట్‌ను ఘనంగా సత్కరించి అభినందించింది.

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

భారత్ సంకల్ప యాత్రపై అవగాహన

కొంపల్లి, జనవరి 24, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు బ్యాంకు ఋణ పథకాలలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు బుధవారం కొంపల్లి పురపాలక సంఘ పరిధిలోని కొంపల్లి మల్టీ పర్పస్ కమ్యూనిటీ నందు అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ శ్రీహరి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, లీడింగ్ కెనరా బ్యాంక్ అధికారులు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన సంబంధిత అధికారులు, ఆధార్ సెంటర్ సిబ్బంది, యూసిడి అంగన్వాడి సిబ్బంది, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు, మెప్మా డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొని సంబంధిత పథకాల గురించి వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేశారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతున్న అపార్ట్‌మెంట్ వాసులు

సికింద్రాబాద్, జనవరి 24 ప్రభాతవార్తః డివిజన్ లోని పద్మారావునగర్ పోస్ట్ ఆఫీస్ వద్ద గల అపార్ట్‌మెంట్స్ వాసులు గత మూడు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యలను ఎదుర్కొంటుండడం తో పద్మారావు నగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ స్థానికంగా పర్యటించారు. ఇక్కడ గల పోస్ట్ ఆఫాస్‌లో నుండి డ్రైనేజీ పైప్‌లైన్ ఉండడంతో సిబ్బంది డ్రైనేజీ పైప్‌లైన్‌ను శుభ్రం చేయడాన్ని అభ్యంతరం చెబుతుండడంతో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సమస్య సంవత్సరాలుగా పరిష్కారం కావడంలేదు. అపార్ట్‌మెంట్‌ల వాసులు బుదవారం పోస్టాఫీస్ ఆందోళన జరుపడం కోసం నిర్ణయించుకోగా బీఆర్ఎస్ నేతలు సర్ది చెప్పారు. ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించుకుందామని వారికి సర్దిచెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 25వ తేదీ గురవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు పెట్లాబూర్జు,12 నుంచి 2 గంటలు వరకు శివాలయం,3 నుంచి 5 గంటలు వరకు బొండలగూడ,దూద్ బౌలి ఫీ డర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు. జూపార్కు, బాలాపూర్,బార్కస్ విద్యుత్ ఫీడర్ల పరిధులలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు,బిఎన్‌కె కాలనీ, జమాల్‌బండ ఫీడర్ల పరిధులలో 12 నుంచి 2 గంటలు వరకు,తీగలకుంట, సాలాల ఫీడర్ల పరిధులలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి అధికారులు తెలియజేశారు.

మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పుస్తక ముద్రణ కార్యాలయంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: నగరంలోని మింట్ కాంపౌండ్‌లో గల ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం తెల్లవారు జామున కార్యాలయంలో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఈప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యంత్రాలు, పలు పుస్త కాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 24 ప్రభాతవార్త: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా దొమ్మరపోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం(25-01-2024) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఎమ్మెల్లార్ ఫీడర్ పరిధిలోని ఎమ్మెల్లార్ కళాశాల, అరుంధతి వైద్యశాల, బాలజీ వేట్రిఫ్జ్, పల్లవి ఆశ్రమం తదితర ప్రాంతాలు, 11కెవి ఇండోఫ్యాబ్ ఫీడర్ పరిధిలోని 60గజాల కాలనీలు, సురక్ష, గాయత్రినగర్, వివేకానందనగర్, హోలీ చైల్డ్‌స్కూల్, ఇందిరానగర్‌కాలనీ, దుండిగల్ పోలీస్‌స్టేషన్, చంద్రశేఖర్‌రెడ్డినగర్, తహసీల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 4గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా-ఆంధ్రప్రదేశ్

SRISAILA DEVASTHANAM

ప్రకటన

ఆర్.సి.నెం. SBMSD-ADMN0ACM/1/2024-ACMD(F1)-SBMSDLM తేది : 20.01.2024

శ్రీశైల దేవస్థానమునకు "కుటీర నిర్మాణ పథకము" క్రింద కాటేజీలు / గదులు నిర్మించిన దాతలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భముగా తేది : 01-03-2024 నుండి 11-03-2024 వరకు వసతి కావలసిన వారు తేది : 15-02-2024 లోపు ఈ కార్యాలయమునకు లిఖిత పూర్వకముగా లేఖలు పంపవలెను. తదుపరి వచ్చిన అభ్యర్థనలు పరిశీలించు అవకాశము ఉండదు మరియు అలాంటి దాతలకు వసతి గదులు కెటాయించుటకు వీలుకాదు. ఈ విషయములో దాతలు సహకరించవలసినదిగా కోరడమైనది.

డి.పెద్దిరాజు, యం.ఎ. డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు చేసే దొంగల అరెస్టు

రూ.6.83 లక్షల నగదు స్వాధీనం

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: తాళాలు వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడే దొంగల ముఠాలోని ఇద్దరు నిందితులను మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి నెట్టారు. ఈ మేరకు నిందితుల నుండి రూ.6.83 లక్షల నగదు, దొంగతనాలకు ఉపయోగించే ఐరన్ రాడ్, స్క్రూ డ్రైవర్‌లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో డిఐ వైజి నాయుడు, ఎస్ఐ బద్యానాయక్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్‌పెక్టర్ కాశీవిశ్వనాథ్ వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. విశ్వసనీయ సమాచారం మేరకు మీర్‌పేట్ డిఐ క్రైం సిబ్బందితో కలిసి మంగళవారం నందిహిల్స్ బస్టాప్ వద్ద ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు చేసే మహారాష్ట్ర నాందేడ్ జిల్లా గోవర్ధన్‌ఘాట్‌కు చెందిన బైక్ మెకానిక్ పని చేసే షేక్ అమీర్ అలియాస్ అమ్ము, ఆమెర్ (25), మల్లాపూర్ బాబానగర్‌కు చెందిన షేక్ ఫిరోజ్ (25)లను అదుపులోకి తీసుకున్నారు.

ఈ మేరకు వారిని విచారించగా నిందితులకు పలు దొంగతనాలతో సంబంధం ఉన్నదని తేలింది. అంతే కాకుండా అమీర్‌పై హత్య కేసుతో పాటు మహారాష్ట్ర, రాచకొండ కమీషనరేట్ పరిధిలో పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు తెలిసింది. అయితే వీరితో పాటు చోరీలకు పాల్పడే నిజామాబాద్ ఆటోనగర్‌కు చెందిన అమీర్ (23) పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పట్టుబడిన నిందితులను బుధవారం రిమాండ్‌కు పంపారు.

ఈఎస్ఐలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతా: కోదండరాం

మాట్లాడుతున్న ప్రొ.కోదండరాం చిత్రంలో డా.చీమ శ్రీనివాస్

నాచారం, జనవరి 24 ప్రభాతవార్త: నాచారం ఈఎస్ఐలో నెలకొన్న సమస్యలను సీఎం కృష్టికి తీసెకెళ్లతానని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కొదండరాం పేర్కొన్నారు. తెలంగాణ ఇఎస్ఐ జేఏసీ చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నాచారంలోని ఈఎస్ఐ హాస్పిటల్లో తెలంగాణ ఈఎస్ఐ ఎంప్లాయిస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కొదండరాం మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ యంత్రాంగం కుప్పకూలిపోయిందని, ప్రతి ఒక్క వ్యవస్థను బీఆర్ఎస్ వారు స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. కేవలం మిషన్ భగీరథ, కాలేశ్వరం ప్రాజెక్టు కోసమే తరుచూ రివ్యూలు చేశారని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను దుయ్యబట్టారు. విధ్యను పూర్తిగా నిర్వీర్యం చేశారని, పోస్టులను భర్తీ చేయలేదన్నారు. ఇఎస్ఐని పూర్తిగా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇఎస్ఐ జేఏసీ కన్వీనర్ వేణు, శ్రీనయ్య, డా.వెంకటేష్ బాబు, డా.నాగేందర్, డా.వెంకట్ రెడ్డి, డా.రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు నగేష్ చారి, శ్రీకృష్ణ, మెహతాడ,ధన్‌రాం, విక్టోరియాతో పాటు పారా మెడ్‌కల్, సిబ్బంది పాల్గొన్నారు.

సౌండ్ పొల్యూషన్ చేస్తూ వాహనాలు నడపడం ఆరోగ్యానికి హానికరం

ట్రాఫిక్ నార్త్‌జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఎస్.రంగారావు

ట్రాఫిక్ నార్త్‌జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ సాలె రంగారావును సత్కరిస్తున్న నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులు

బేగంపేట జనవరి 24,ప్రభాతవార్త : వాహనాలకు వివిధ రకాలైన భారీ శబ్దాలు వచ్చే సైలన్సర్లను అమర్చి సౌండ్ పొల్యూషన్ చేస్తూ వాహనాలను నడిపినట్లైతే అది ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని, హానికరమని ట్రాఫిక్ నార్త్‌జోన్ అదనపు డిప్యూటీ కమీషనర్ సాలె రంగారావు అన్నారు. బుధవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు,వారి సిబ్బంది ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర, తెలంగాణ యవజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం,, సికింద్రాబాద్ పీజీ కళాశాల వారి సహకారంతో రోడ్ సేఫ్టీ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అడిషినల్ డిసీపీ ట్రాఫిక్ 1 ఎస్.రంగారావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఓవర్‌స్పీడ్,డేంజరస్ డ్రైవింగ్, రాంగ్‌రూట్,సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ,సిగ్నల్స్ జంప్ చేస్తూ వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకేఎస్ రాష్ట్ర డైరక్టర్ ఏఆర్ విజయరావు, డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కుష్బూగుప్తా,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ జి.రవికుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మృదుల,నార్త్‌జోన్ ఏసీపీ మధుసూధన్ రెడ్డి,ఇన్స్‌పెక్టర్‌లు వి.రాంచందర్,పాపయ్య,సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి కాలనీ అభివృద్ధి కోసం కృషి

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రగతి కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 24 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ,కొత్త సిసి రహదారులు,వీధి దీపాలు వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తో కల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ను శంకర్ రెడ్డి,ధీరజ్ యాదవ్,రమోద్ జాదవ్,మధు,పండు యాదవ్,వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ భాను,వాటర్ వర్క్స్ ఉద్యోగులు లోక్‌నాథ్,గణేష్,శ్రీ కర్‌తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మెనిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

మంత్రులకు ప్రజా తెలంగాణ ప్రతినిధులు వినతి

దామోదర రాజనర్సింహ్మకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా తెలంగాణ ప్రతినిధులు ప్రొఫెసర్ మనోహర్, ప్రొ.తిరుమలి, ప్రొ.సంహంద్రి, దేవుళ్ల సమ్మయ్యలు పలువురు మంత్రులును కోరారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, పొన్నం ప్రభాకర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలన్నారు. అలాగే పంచాయితీరాజ్ వ్యవస్థలో గత ప్రభుత్వం బిసిలకు తగ్గించిన రిజర్వేషన్లు సవరించి 42శాతం పెంచి ఎలక్షన్లు జరపాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ ,పిఎస్‌యులకు తదితర నియామకాల్లో జనాభా దామాషా ప్రకారం బిసి ఎంబిసి డిఎన్టీయులకు నియామకాలు జరపాలన్నారు. మంత్రులను కలిసిన వారిలో ప్రతినిధులు సతీష్ కొట్టే, సంతోష్‌గౌడ్, బివి మురళీ మనోహర్, బింగి సత్యనారాయణ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌లను సన్మానించిన కంటోన్మెంట్ డిపో మేనేజర్

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్తః సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాంమోహన్ పలువురు డ్రైవర్‌లను సన్మానించారు. డ్రైవర్స్‌డే పురస్కరించుకొని ఈ కార్యాక్రమాన్ని చేపట్టారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా డ్రైవర్‌లు బస్సులు నడిపినందుకు డ్రైవర్‌లకు గులాబి పూలను అందజేస్తూ వారిని ప్రశంసించారు. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి కృష్ణ, బాల్‌రాజ్, ప్రభాకర్, కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మజ్దూర్ యూనియన్ నేతలు రవిందర్

రైల్వే ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : రవిందర్

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి రవిందర్ రైల్వే మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారామ్‌కు విజ్ఞప్తి చేశారు. లాలాగూడ రైల్వే సెంట్రల్ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డైరెక్టర్ నిర్మలను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జోనల్ ఏ.జి.ఎస్‌లు బరాటే. స్వామి, కోశాధికారి నర్సింహ్మారెడ్డి, సమ్మయ్య, రాంమోహన్, పాషా పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు అభినందన

జిహెచ్ఎంసి జోనన్ కమిషనర్ అభినవ్ అభిలాషను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేతలు

కెపిహెచ్‌బి కాలన

కల్యాణపురిలో సీనియర్ సిటిజన్స్ భవనం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



సీనియర్ సిటిజన్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ కల్యాణపురిలో అభ్యుదయ వయో వృద్ధుల అసోసియేషన్ భవనాన్ని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వయో వృద్ధుల కోసం ప్రత్యేకంగా భవనం నిర్మించినట్లు తెలిపారు. వయో వృద్ధులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో కొత్త భవనం నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, అభ్యుదయ వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షుడు డా.ఎస్.చెన్నయ్య, సభ్యులు రాజశేఖర్, శాంప్రసాద్, కాలనీ నేతలు సతీష్, రత్నకుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్‌రావు, కె.జగన్, కొండల్‌రెడ్డి, పిట్టల నరేష్, జెల్లి మోహన్, గుడి మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన అమరేందర్‌రెడ్డి

నరేందర్‌రెడ్డిని అభినందిస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి సలహాదారునిగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షుడు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా దక్కిన నరేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అమరేందర్ రెడ్డి కండువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి సలహాదారునిగా నియమితులు కావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రిష్టియన్ జెఎసి ఛైర్మన్‌గా రమేష్

ఉత్తర్వులను అందజేస్తున్న రాష్ట్ర క్రిష్టియన్ జెఎసి ఛైర్మన్ రవికుమార్

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ క్రిష్టియన్ జెఎసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఛైర్మన్‌గా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన బంగారి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ జిలుకర రవికుమార్ ఉత్తర్వులు జారీ చేసి బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో క్రైస్తవుల సంక్షేమం జరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర కో-ఛైర్మన్ మేకల సారయ్య, రాష్ట్ర నాయకుడు చెరుకూరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పని చేసేవారికి గుర్తింపు : చెకొలేకార్



ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్‌ను అభినందిస్తున్న చెకొలేకార్ శ్రీనివాస్

మలక్‌పేట, జనవరి 24 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికైనా మహేష్, బల్మూరి వెంకట్‌లతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

మలక్‌పేట, జనవరి 24 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బాలదానమ్మ బస్తీ గ్రౌండ్స్‌లో కేంద్ర పథకాల గురించి సింగిల్ విండో కౌంటర్లను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఏరియాలో నిర్వహిస్తున్నామన్నారు. అర్హులందరూ పథకాలను లబ్ది పొందాలన్న సంకల్పంతో ప్రధాని మోడి ఈ సంకల్పయాత్రను ప్రారంభించారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు శ్రీనుబాబు, యుసిడి ఇంఛార్జి యుగంధర్, డిఎంహెచ్ఓ అధికారి బిర్జిస్‌ఉన్నిసా, వైద్యులు ప్రణీత్, సౌజన్య, శ్రీనివాస్, నసీర్, నాయకులు కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, ప్రభాకర్, లక్ష్మణ్, బాలు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యే బేటి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంత్రితో పలు అంశాలు చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్‌శేఖర్, మహేష్‌గౌడ్, బుచ్చి తదితరులు పాల్గొన్నారు.

నార్మల్ పాలకవర్గ రద్దు సమంజసమే: హైకోర్టు

పాలక సభ్యుల ఎన్నిక వాయిదాలో నిబంధనల అతిక్రమణ

డీసీఓ ఉత్తర్వులపై ఉన్న స్టేను కొట్టివేసిన న్యాయస్థానం

హయత్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: నార్మల్ మదర్‌డెయిరీ పాలకవర్గం రద్దు విషయమై కొనసాగుతున్న స్టేను బుధవారం తెలంగాణ హైకోర్టు కొట్టివేస్తూ తీర్పువెలువరించింది. గత ఏడాది సెప్టెంబరులో ఖాళీఅయిన ముగ్గురు పాలకవర్గ సభ్యులఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ జారీచేయగా... ఓటరు లిస్టులో తప్పులున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని చెబుతూ ఛైర్మన్, పాలకవర్గం ఎన్నికలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఎన్నికల వాయిదాపై పలువురు సొసైటీ ఛైర్మన్లు కో-ఆపరేటివ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా... డీసీఓ సదరు ఫిర్యాదులపై విచారణ జరిపారు. సభ్యుల ఎన్నికల వాయిదాలో పాలకవర్గం నిబంధనలను అతిక్రమించినట్లుగా నిర్ధారించి పాలకవర్గాన్ని రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై ఛైర్మన్, ఇతర పాలకవర్గ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా... డీసీఓ ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. అనంతరం విచారణ కొనసాగించిన హైకోర్టు ఇరుపక్షాల వాదనలు విని, సంబంధించిన పత్రాలను పరిశీలించి ఎన్నికలను వాయిదా వేస్తూ నార్మల్ మదర్‌డెయిరీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని నిర్ధారణకు వచ్చింది. ఈ విషయంలో పాలకవర్గాన్ని రద్దుచేస్తూ డీసీఓ ఇచ్చిన ఆదేశాలను సమర్థిస్తూ కేసును కొట్టివేసింది. తదుపరి చర్యలకు సంబంధించి డీసీఓకు ఆదేశాలిచ్చింది.

విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు : ఎఇ

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: 11 కెవి ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జల్‌పల్లి , రిలియన్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పహాడీషరీఫ్ ఎఇ ఎల్‌వి సత్యనారాయణ తెలిపారు.

బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషి : పరమేశ్వర్‌రెడ్డి

బీరప్ప దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : రామంతాపూర్ బీరప్ప ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్‌లోని బీరప్ప ఆలయంలో షెడ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీరప్ప ఆలయంలో షెడ్డు నిర్మించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కురుమ కులస్థులు అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నేతలు రేవు కృష్ణయ్య, రావుల జంగయ్య, శాగ రవీందర్, కాంగ్రెస్ నేతలు తౌఫిక్, సుర్వి మురళీగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, బిక్షపతి, రాజిరెడ్డి, శ్రీధర్, ఉపేందర్ రెడ్డి, నాగయ్య, మల్లయ్య, సందీప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు చేపట్టండి : కార్పొరేటర్

జలమండలి జిఎం సంతోష్‌కుమార్‌తో బేటి అయిన కార్పొరేటర్ చేతన తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న ట్రంక్ లైన్ పనులు వెంటనే చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డితో బేటిఅయి పలు అంశాలు చర్చించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హబ్సిగూడ రాంరెడ్డినగర్‌లో పెండింగ్‌లో ఉన్న ట్రంక్ లైన్ పనులు చేపట్టాలని, వాసవినగర్‌లో రాక్ కట్టింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. శ్రీనివాసపురం, రవీంద్రనగర్,లో యుజిడి లైన్లు వేయాలని, కొత్త లైన్లు పూర్తి చేయాలని సూచించారు.దీనిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని జిఎం సంతోష్‌కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ లక్ష్మీనారాయణ కాలనీ పరిధిలోని టివి కాలనీ, గాంధీనగర్, చర్చికాలనీ, శ్రీరమణపురం, అరవింద్‌నగర్, జనప్రియ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 11 కెవి రాంరెడ్డినగర్ పీడర్ పరిధిలోని కెటిఆర్‌నగర్, శ్రీకృష్ణకాలనీ, బాలకృష్ణకాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.30 గంటలనుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ పెట్రోకాస్ట్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటలనుంచి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

హబ్సిగూడ పరిధిలో... హబ్సిగూడ పరిధిలోని 11 కెవి ఐఎస్ఐ పీడర్ పరిధిలో గురువారం మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాంరెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12.30గంటలవరకు, వివేకానందర్‌నగర్, ఎస్ఎన్‌నగర్, జిజికాలనీ, రవీంద్రనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. స్నేహపురి కాలనీ పరిధిలోని స్నేహపురికాలనీ, విఎస్‌టి కాలనీ, శ్రీనగర్ కాలనీ, భవానీనగర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం : నియోజకవర్గ ఇంఛార్జి కెఎల్ఆర్

సమావేశంలో మాట్లాడుతున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని, పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు తీసుకువచ్చిందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురండివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్.కె.పురం డివిజన్ కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత అధ్యక్షతన కొత్తపేట లోని అన్నపూర్ణ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన తరువాత ప్రజాపాలనలో బాగంగా అభయ హస్తం పదకాలు ప్రజలకు అందేవిధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా కాలనీల అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు. గురువారం మధ్యాహ్నం ఎల్బి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ ఇంఛార్జిల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని బూత్ ఇంఛార్జిలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. పిసిసి సబ్బుడు దేవ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికోసం జెండాను మోసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు చిలక ఉపేందర్‌రెడ్డి, గట్ట రవీంద్ర, డివిజన్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల, డివిజన్ మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మి, వెంకటేష్‌గుప్త, తల్లాటి రమేష్‌నేత, జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, కల్యాణ్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, ఎన్ఎస్‌యుఐ శివ, శ్రీధర్, శ్రవణ్, పెద్దవూర సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, పున్న రమేష్, హరి, జెల్ల జగన్నాధం, శ్రీశైలం, నగేష్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

మల్కాజ్‌గిరి, జనవరి 24 ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మధుబాబు సమక్షంలో లెక్కించగా 4,36,905 (నాలుగులక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు) 47రోజుల ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణాధికారి ఎబి.రవీంద్రరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ఇఓతోపాటు అర్చకులు ముదుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సుధాకర్, ఆర్ఐ శ్రీశైలం, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్‌సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మకర్తలు తదితర భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడిగా వెంకటరమణ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు

మలక్‌పేట, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చేగూరి వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేసారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ అసోసియేషన్ కార్యాలయంలో మాజీ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్‌తోపాటు నూతన అధ్యక్షుడు చేగూరి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, కోశాధికారి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుగ్గు జగదీష్, దడువై ప్రకాష్, ఎం.కృష్ణ, సంయుక్త కార్యదర్శులు సత్యలింగం, వెంకటేషం, శ్యాంరావులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వెంకటరమణ రైతులకు గిట్టుబాటు ధర అందించడంతోపాటు వ్యాపారస్తులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సలహాదారులుగా దేవర రాజేశ్వర్, రమైష్‌గుప్తా, రాఘవేంద్రరావు, కె. మల్లేషం, ఆర్.మల్లేషం, శంకర్‌రావులు వ్యవహరిస్తారని అన్నారు. అనంతరం వ్యాపారస్తులు వెంకటరమణతోపాటు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్, వంజరి వినోద్‌కుమార్, మైల రవికాంత్, బట్కిరి విద్యానంద్, దేవత అశోక్, వెంకట రెడ్డి, శంకర్, మధుర్, హరికృష్ణ, చిగుమల్ల శంకర్, ఎం.కృష్ణ, వెంకటేష్, ఆంజనేయులు, రమణ, పాండు, శివకుమార్ తదిరులు పాల్గొన్నారు.

పేదింటి వధువు ఉప్పల పౌండేషన్ అండ

పుస్తెమట్టెలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: నిరుపేదలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంకు చెందిన పేదింటి వధువు ఝాన్సీ వివాహం కోసం నాగోల్‌లోని ఉప్పల కార్యాలయంలో బుధవారం ఉప్పల ఫౌండేషన్ కోచైర్‌పర్సన్ ఉప్పల స్వప్నతో కలిసి పుస్తె మెట్టెలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తాము చేయూతను అందిస్తామన్నారు. పుస్తె మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు.

రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులు పేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం (హైదరాబాద్, ప్రభాతవార్త)

సిటీ క్రైమ్ స్టేషన్‌ను ప్రారంభించిన రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

సీటీ క్రైమ్‌స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం అధికారులతో చర్చిస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు..

నేరెడ్‌మెట్, జనవరి 24 ప్రభాతవార్త: నేరెడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ క్రైమ్‌స్టేషన్‌ను బుధవారం రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సీసీఎస్ అధికారులు, సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండడానిక ఈ భవనాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసిపి పద్మజ, డీసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, అదనపు డీసిపి అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి కుషాయిగూడ చంద్రశేఖర్, ఎస్టేట్ అధికారి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు తార్నాకలో అక్రమ నిర్మాణాలను తొలగింపు

తాజా కిచెన్ హోటల్ వారు అక్రమించిన ఫుట్‌పాత్‌పై నిర్మాణాలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

తార్నాక, జనవరి 24 ప్రభాతవార్త: ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ప్రజల ఫోన్లను కూడా లిఫ్ట్ చేయని అధికారులు బుధవారం ఎట్టకేలకు పలుచోట్ల వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. తార్నాక నుంచి లాలాపేట్ వైపు వెళ్లే రోడ్డులో ప్రముఖ తాజా కిచెన్ హోటల్ వారు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి యదేచ్ఛగా పార్కింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో సదరు నిర్మాణాన్ని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. అదేవిదంగా స్ట్రీట్ నెం.2 లో ఓ అపార్ట్‌మెంట్ పై వెలసిన పెంట్‌హౌజ్‌ను కూల్చివేశారు. లాలాపేట్ ప్రధాన రోడ్డులో వెలసిన మరో హాటల్ గెడిసెను,విజయపురి కాలనీలో మరో షెడ్‌ను కూడా తొలగించారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రజిత, టిపిఎస్ సరిత మాట్లాడుతూ సితాఫల్ మండితో పాటు తార్నాకలో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులందడంతో కూల్చివేశామని చెప్పారు. ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చందు, ఆంజనేయులు, నాగయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభ్యున్నతి

ఆనంద్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ప్రశాంత్‌ముదిరాజ్

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాలలో అబ్యున్నతి సాధిస్తుందని ఎల్బీనగర్ ఓబిసి మోర్చా కన్వీనర్ పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ పేర్కొన్నారు. భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన సీనియర్ నాయకులు ఆనంద్‌గౌడ్‌ను బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలు కూడా హర్షిస్తున్నాయని అందుకు ప్రధాని మోడీ నాయకత్వమే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగేశ్వరగౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి దశరథ్‌సాగర్, కార్యదర్శి జూలూరు నరేష్, ఓబిసి మోర్చా స్టేట్ ఐటిసెల్ భాగ్యనగర్ లడ్డు, మలక్‌పేట ఓబీసీ మోర్చా కన్వీనర్ గంగిశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్‌ను మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్బుడు లింగాల హరిగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం హరి గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోనుందన్నారు. (సైదాబాద్, ప్రభాతవార్త)

మాజీ మంత్రి షబ్బీర్‌అలీతో నేతల బేటి

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ